ప్రజల చేతిలో
www.ayudamdaily.com
# ఆయుధం
The Common People's Voice
గురువారం | జూన్ 25, 2026 | సంపుటి : 7 | సంచిక : 24 | పేజీలు : 2

## పేదల ఇండ్ల కూల్చివేతలు ఆపండి

- ఈనెల 27న ఏకశిలా పార్కు వద్ద నిరసన
- వామపక్ష పార్టీల నేతల సమావేశం పిలుపు






## బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు బెయిల్

**హైదరాబాద్, ఆయుధం:** బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇద్దరి పూచీకత్తులతో ఆయనకు బెయిల్ ఇచ్చింది. మే 26న తెలంగాణభవన్‌లో జరిగిన నిర్వహించిన సమావేశంలో బాల్క సుమన్ మాట్లాడారు. అందులో నాంపల్లిలోని సింగరేణి భవన్‌తోపాటు మందమర్రిలోని జీఎం కార్యాలయ అధికారులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై సింగరేణి భవన్ అధికారులు నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో పోలీసులు ఆయన్ను తెలంగాణ భవన్‌లో అరెస్టు చేశారు. ఈ కేసులో బాల్క సుమన్‌కు తాజాగా బెయిల్ మంజూరైంది.



# ఎస్ఐఆర్‌పై.. నిర్లక్ష్యం వద్దు

- ప్రతీ అర్హత కలిగిన ఓటును కాపాడాలి
- ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించాలి
- పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్, ఆయుధం:** రాష్ట్రంలో గురువారం ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా పేదలు, బడుగు బలహీన వర్గాలు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. బుధవారం జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌లు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, బీఎల్ఏలు, సర్పంచ్‌లు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించడంతో పాటు ప్రతి అర్హత గల ఓటును కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### పార్టీకి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోం

రాష్ట్రంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. ఈ ప్రక్రియను సీరియస్‌గా పరిగణిస్తోంది. ఇవాళ ఉదయం జరిగిన జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ బాధ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ విషయంలో కొందరు నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీకి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జిల్లాల వారీగా నిర్వహించిన అవగాహన సదస్సులకు చెందిన పూర్తి వివరాలు తన వద్ద ఉన్నాయని, ఎవరెవరు నిర్లక్ష్యం చేస్తున్నారో పేర్లతో సహా వెల్లడించగలనని, కానీ ఆ పరిస్థితులు తెచ్చుకోవద్దని హెచ్చరించారు.

### ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించండి

ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించిన రేవంత్ రెడ్డి, ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. పేదల ఓట్లు జాబితాల నుంచి తొలగిపోతే వారి హక్కులు దెబ్బతింటాయని, అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు.



## హర్మూజ్‌లో ఎటువంటి సుంకాల్లేవ్

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**జాతీయం, ఆయుధం:** హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. జలసంధి మార్గంలో ప్రయాణించే నౌకల నుంచి ఎటువంటి సుంకాలు, బీమా ఖర్చులు లేదా ఇతర ఏవిధమైన రుసుములూ వసూలు చేయమని ఇరాన్ హామీ ఇచ్చిందన్నారు. ఒకవేళ ఇది తప్పుడు సమాచారమైతే, వారితో చర్చలను వెంటనే నిలిపివేస్తామన్నారు. ఇక ఇరాన్‌కు నేరుగా ఎటువంటి నిధులు విడుదల చేయడం లేదని ట్రంప్ స్పష్టం చేశారు. మొక్కజొన్న, గోధుమ, సోయాబీన్ తదితర ఆహార పదార్థాలను కొనుగోలు చేసేందుకు వారికి (ఇరాన్‌కు) సంబంధించిన నిధుల్లోంచి కొంత మొత్తాన్ని అమెరికా రైతులు, పశుపోషకులకు విడుదల చేస్తామని అన్నారు. ప్రస్తుతం ఇరాన్‌కు ఆహార పదార్థాలు అత్యవసరమని, వాటిని ప్రత్యేకంగా అమెరికా నుంచే కొనుగోలు చేసి సరఫరా చేస్తామన్నారు.
హర్మూజ్‌లో ఇటీవల ట్రాఫిక్ పెరిగిందని, రికార్డు స్థాయిలో చమురు రవాణా జరుగుతోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు. వీటికి సంబంధించి మీడియాలో వచ్చిన కథనాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఓ అమెరికా వార్తా సంస్థ పేర్కొన్న వివరాల ప్రకారం.. జూన్ 1214 తేదీల్లో 32 నౌకలు హర్మూజ్‌ను దాటగా.. 1921 తేదీల్లో 93 నౌకలు సురక్షితంగా జలసంధిని దాటినట్లు తెలుస్తోంది.

# 31 జంటలకు సామూహిక వివాహాలు

**హనుమకొండ, ఆయుధం:** ములుగు రోడ్డులోని సప్తదాములో బుధవారం 31 జంటలకు సామూహిక వివాహాలు వైభవంగా జరిగాయి. శివానంద గురు కల్చరల్ ట్రస్టు నిర్వాహకులు దంపతులకు వివాహానికి అవసరమైన బంగారు పుస్తెలు, వెండి మట్టెలు, నూతన వస్త్రాలు, పూజ సామగ్రి అందజేసి అన్ని ఇచ్చి వైభవ్వముగా నిర్వహించారు. కొత్తగూడెం భద్రాద్రి జిల్లా నైంది గిరిజనులు కోయలు 19 జంటలు, కొత్తగూడ నర్సంపేట నుండి 7జంటలు, వరంగల్ నుండి 5 జంటలు వచ్చినట్లు తెలిపారు. వన వాసి కల్యాణ పరిసగతు జాతీయ అధ్యక్షులు రామచంద్రయ్య, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, ఛాంబర్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గట్టు మహేష్ పాల్గొన్నారు. సుమారు 2000 మంది భక్తులు పాల్గొన్నారు అని ట్రస్ట్ మేనేజింగ్ తెలిపారు. సదాశివుడు, సాయి, ఉమాశంకర్, వెంకట రమణ, భాస్కర్, మహిపాల్, రాం ప్రసాద్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.






## క్రీడారంగంలో ములుగు జిల్లా సత్తా

- అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులు
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



## పారదర్శకమైన ఓటరు జాబితాకు సహకరించాలి

- డబుల్ ఓట్లపై చట్టపరమైన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



## కూరగాయల మార్కెట్ సమస్యలు పరిష్కరించండి

- మార్కెట్ పాలక వర్గానికి వ్యాపారుల వినతి

**వరంగల్, ఆయుధం:** వరంగల్ కూరగాయల మార్కెట్లో ఉన్న సమస్యలను పరిష్కరించి, వసతులు కల్పించాలని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గానికి కూరగాయల మార్కెట్ వర్తక సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్ బండి జనార్ధన్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ గజ్జల శ్యామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన పాలకవర్గానికి శాలువాతో పూల బొకే సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఎర్ర ప్రియాంక కు కూరగాయల మార్కెట్లో ఉన్న సమస్యలు వివరించారు. కూరగాయల మార్కెట్లో ఎగుమతులు, దిగమతులు భారీ వాహన పార్కింగ్ సమస్య వినియోగదారుల వాహన పార్కింగ్ వారికి వివరించారు. మార్కెట్ బయట జీరో వ్యాపారం వల్ల మార్కెల్ హోల్సేల్, రిటైల్ వ్యాపారస్తులు నష్టపోతున్నారని.. కిరాయి కూడా కట్టలేని పరిస్థితిలు ఉన్నాయని వివరించారు. త్వరలో మంత్రి కొండా సురేఖ తో కలిసి వ్యాపారస్తులు అధికారులతో కలిసి మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారుతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుల్లాం సర్వర్ మున్నా, కోశాధికారి మల్లూరి బాబురావు, గౌరవ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ జరుతి రమేష్ బాబు, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, చింతాకుల అనిల్, MA. బాబా, కాసర్ల రాజు, పర్శ గోపి కర్రే వెంకన్న, భద్రకాళి ఆలయ ధర్మకర్త జారుతి వెంకట్, బజ్జూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఐఆర్‌పై విస్తృత ప్రచారం చేయాలి

- ప్రతి అర్హుడైన ఓటరుకు సమాచారం అందేలా అవగాహన కల్పించాలి
- జిల్లా ఎన్నికల అధికారి & జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఐఏఎస్

## ఉచిత సివిల్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**హనుమకొండ, ఆయుధం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధ్యయన కేంద్రం (స్టడీ సర్కిల్), బంజారాహిల్స్, హైదరాబాద్‌లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (UPSC) సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (CSAT) - 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్, తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కలెక్టరేట్ లో బుధవారం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ, తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు దివ్యాంగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించని అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. అభ్యర్థులు 19 జూన్ 2026 నుంచి 12 జూలై 2026 వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం http://tsstudycircle.co.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19 జూలై 2026న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత వసతి, భోజన సదుపాయాలతో కూడిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ హనుమకొండ జిల్లా అధికారి బి.నిర్మల, తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా సంచాలకులు డా.కె. జగన్ మోహన్, పర్యాటక అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఎం.శివాజీ, కనకరాజు, కవిత తదితరులు పాల్గొన్నారు.





## ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

**వరంగల్, ఆయుధం:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం సుబేదారి పోలీస్ స్టేషన్ ఆవరణలోని మహిళా పోలీస్ స్టేషన్ 1ను సందర్శించి, నూతనంగా ఏర్పాటు చేయనున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రానికి సంబంధించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు, కార్యాచరణ అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ వరంగల్ రంగంపేటలోని మహిళా పోలీస్ స్టేషన్-2లో ప్రస్తుతం కొనసాగుతున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం నిర్వహణ విధానం, కేసుల పరిష్కార ప్రక్రియ, నిర్వహిస్తున్న రికార్డులు, నమోదు పుస్తకాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కౌన్సిలర్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరు, బాధ్యతలు, కేంద్రం ద్వారా అందిస్తున్న సేవల గురించి కూడా పోలీస్ కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, మహిళా పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు సువర్ణ, సూర్యప్రసాద్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత, సుబేదారి ఇన్‌స్పెక్టర్ రంజిత్ కుమార్, సర్వోదయ కార్యదర్శి డా. దామోదర్ పాల్గొన్నారు.



# గుడిసెలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలి

- గ్రామాల్లో గుడిసెలలో ఉంటున్న వారి జాబితాను సిద్ధం చేయాలి
- మొదటి విడత మంజూరు అయిన ఇండ్లను వేంటేనే పూర్తి చేయాలి

**జనగామ, ఆయుధం:** గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, హౌసింగ్ ఎం.డీ. గౌతమ్ పేర్కొన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షిస్తూ, మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రెండో విడత అర్హుల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ..... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని వెల్లడించారు. గ్రామం పరిధిలోని ప్రస్తుతం గుడిసెల్లో, కవర్లు కప్పిన పెంకుటిళ్ళల్లో, రేకుల షెడ్లలో నివసిస్తున్న వారితో పాటు అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిజమైన అర్హులను గుర్తించాలన్నారు. మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జనగామ, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, డీఈఈ చంద్రశేఖర్, ఏఈ కార్తీక్, తహసీల్దారు అందాలు, ఆర్ఐ, జీపీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డ్ మెంబర్స్ గొరిగే సందీప్, వేల్పుల శోభారాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, నల్ల విల్సన్, తాండ్ర భరత్, అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటర్ల జాబితాకు సహకరించాలి

- ఎస్ఐఆర్-2026 విజయవంతానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి
- డబుల్ ఓట్లపై చట్టపరమైన చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- సందేహాల నివృత్తి కోసం జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, 1800 425 1126 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు
- ఎస్ఐఆర్-2026పై మీడియా ప్రతినిధులతో అవగాహన సమావేశం



**హనుమకొండ, ఆయుధం:** ఓటరు జాబితాను మరింత ప్రామాణికంగా, పారదర్శకంగా రూపొందించే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్2026) కార్యక్రమానికి ప్రజలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్ఐఆర్2026 అమలు విధానం, ఎన్యుమరేషన్ ప్రక్రియ, ఓటర్ల బాధ్యతలపై సమగ్ర వివరణ అందించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి ప్రత్యేక ప్రజెంటేషన్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారం పూరించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సరైన సమాచారం చేరవేసే విషయంలో మీడియా కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఎస్ఐఆర్‌పై అపోహలు, అనుమానాలు తొలగించి అవగాహన పెంపొందించడంలో మీడియా సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఓటరూ ఈ ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో నిర్వహించిన ముందస్తు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సానుకూల ఫలితాలను ఇచ్చిందన్నారు. వరంగల్ పశ్చిమలో 68 శాతం, పరకాలలో 87 శాతం మేర మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)2026లో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు జరిగే హౌస్‌టుహౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారమ్ అందజేసి, ఇంట్లో లేని వారిని కనీసం మూడు సార్లు సందర్శించాలని ఆదేశించారు. 2002 ఓటరు జాబితాలో ఉన్న అర్హులైన ఓటర్లకు ఈ దశలో ఎటువంటి సహాయక పత్రాలు అవసరం లేదని, వివరాలు ధృవీకరించి సంతకం తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. జూలై 31న ప్రచురించే డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో ఫారమ్‌లు సమర్పించిన వారి పేర్లు మాత్రమే ఉండే అవకాశం ఉన్నందున, ఫారమ్‌ల పంపిణీ, సేకరణను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. అర్బన్ ప్రాంతాల్లో షిఫ్టెడ్ ఓటర్లు, అద్దె నివాసితులు, కొత్తగా వచ్చిన వారి వివరాలను నమోదు చేసి, అవసరమైతే ఫారమ్8 ద్వారా బదిలీ చర్యలు చేపట్టాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులందరికీ ఫారమ్6 అందించి కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని, మరణించిన లేదా నివాసం మార్చిన ఓటర్ల వివరాలను తగిన ఆధారాలతో నమోదు చేయాలని, ఆధారాలు లేకుండా ఏ పేరును తొలగించరాదని స్పష్టం చేశారు. మరణించిన వ్యక్తుల పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లు, బహుళ ప్రాంతాల్లో నమోదైన ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం సవరిస్తామని చెప్పారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు అయి ఉండటం లేదా తప్పుడు వివరాలు సమర్పించడం చట్టవిరుద్ధమని, సంబంధిత వ్యక్తులపై నిబంధనల మేరకు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసిఐ సెక్షన్ 31 ప్రకారం రెండుచోట్ల ఓటు హక్కు కలిగి వుండటం నేరమని, దీనికి సదరు వ్యక్తులపై చట్ట ప్రకారం సంవత్సరం జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం జరుగుతోందని అన్నారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, 1800 425 1126 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సేకరించిన వివరాలను అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిశీలన చేపడతామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడమే ఎస్ ఐ ఆర్ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ఎస్ఐఆర్2026 విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.రవి, డీఆర్ఓ కె. శ్రీనివాస్, డీపీఆర్ఓ అయూబ్ అలీ, ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఖిలా వరంగల్ రైతు వేదికలో విత్తన మేళా

- రైతులకు అందుబాటులో విత్తనాలు
- మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్

**వరంగల్, ఆయుధం:** ఖిలా వరంగల్ పరిసర ప్రాంతాలలో ఉన్న రైతులకు విత్తనాల కొనుగోలు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులో రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల మేళా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ పాల్గొని రైతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన లబ్ధి గురించి వివరించి మేళాలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు విత్తనాలు అందించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ.. వర్షాలు పడటం లేదు కాబట్టి దీర్ఘకాలిక పంటలు కాకుండా స్వల్ప కాలిక పంటలను రైతులు ఎంచుకోవాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ సూచిస్తున్న సూచనలను రైతులందరూ పాటించి పంటలు పండించాలని వర్షాభావం లేకుండా కూడా పండే పంటలను మాత్రమే రైతులు ఎక్కువ మొత్తంలో పండిస్తే నష్టం లేకుండా మంచి దిగుబడి వస్తుందని అందుకు సూచనలు సలహాలు ఇచ్చేందుకు వ్యవసాయ అధికారులు కూడా అందుబాటులో ఉంటారని తెలియజేశారు. అలాగే ఈ విత్తన మేళా జూన్ 30వ తారీకు వరకు రైతు వేదికల అందుబాటులో ఉంటుందని.. అవసరమున్న రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. రైతులకు అందుబాటులో విత్తనాలు పెట్టినందుకు అధికారులకు విత్తన దుకాణ యజమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఈఓ చంద్రకాంత్ అధ్యక్షత వహించగా నాయకులు సంగరబోయిన చందర్, స్థానిక రైతులు మేడిశెట్టి రాజేష్, వనపర్తి కరుణాకర్, చింతం రమేష్, బులుగోడు శ్రీనివాస్, కుంట కుమార్, సారంగం, బేర నరేందర్, బిళ్ళ శ్రావణ్, సూరయ్య, బిక్షపతి, మధు, రాజేష్, రాజు, ప్రతాప్ స్థానిక రైతులు, చుట్టుపక్కల గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 27న మెగా జాబ్ మేళా

- తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్



**హనుమకొండ, ఆయుధం:** ఈనెల 27న హనుమకొండలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవసాయాధారిత వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ మరియు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (NSDC) ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తెలిపారు. బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. జాబ్ మేళాలో ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్, హెల్త్కేర్, బ్యాంకింగ్ తదితర రంగాలకు చెందిన 100కు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు ఉంటాయని.. వరంగల్, పరిసర జిల్లాల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనడానికి ఎటువంటి రుసుము లేదని తెలిపారు. మంత్రి దనసరి అనసూయ (సీతక్క), వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న), మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ వెంకటనారాయణ, మాజీ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.నాగరాజు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, అవినీతి రహిత సమాజ నిర్మాణ లక్ష్యంతో "లక్ష్యం కోసం లక్ష సైన్యం" కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా రిటైర్డ్ ఆర్మీ అధికారులు, మాజీ సైనికులు మరియు దేశభక్తి భావాలు కలిగిన యువతను సమీకరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ అధికార ప్రతినిధి గౌర బీరప్ప, టీఆర్ఎల్డీ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్, యువజన విభాగం అధ్యక్షులు రాజ్ మార్ రెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, రాష్ట్ర కోశాధికారి గిరి కుందే, రాష్ట్ర కార్యదర్శి కోటి, ప్రధాన కార్యదర్శి నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**కేసముద్రం, ఆయుధం:** అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున స్వగ్రామం కాట్రపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 150 నోట్ బుక్స్, 20 పెన్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ ప్రారంభించాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు పెట్టి కొన్ని పాఠశాలలకే కాకుండా అన్ని పాఠశాలలకు వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలని.. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నాన్ టీచింగ్, డీఈఓ, ఎంఈఓ పోస్టులను కూడా భర్తీ చేయాలన్నారు. విద్యారంగ సమస్యల పై అనేక పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో గ్రామస్తులందరూ ఐక్యమై అడ్మిషన్లు చేసి పాఠశాల ను కాపాడుకోవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య, గడ్డం బాలకృష్ణ, గోవర్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా రంగంలో ములుగు జిల్లా సత్తా

- అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ములుగు క్రీడాకారులు
- క్రీడాకారుల కోసం అథ్లెటిక్స్ స్టేడియం నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు
- మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు, ఆయుధం:** క్రీడా రంగంలో ములుగు జిల్లా సత్తాను చాటుతుందని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ములుగు క్రీడాకారులు రాణిస్తున్నారని, క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రజా ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని, క్రీడాకారుల కోసం అథ్లెటిక్స్ స్టేడియం నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం ములుగు ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, భారత ఒలింపిక్ సంఘం, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా మారుమూల ప్రాంతం అయినప్పటికీ క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందుతోందన్నారు. జిల్లాకు చెందిన అనేక మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి దేశ విదేశాల్లో ములుగు ఖ్యాతిని చాటుతున్నారని తెలిపారు. పేదరికం, వెనుకబడిన పరిస్థితులు ఉన్నప్పటికీ జిల్లాలోని పిల్లల్లో ఉన్న ప్రతిభ అపారమని, వాలీబాల్, ఆర్చరీ వంటి క్రీడల్లో ములుగు జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి పతకాలు సాధించిన చరిత్ర ఉందన్నారు. క్రికెట్ సహా ఇతర క్రీడల్లో కూడా విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

జిల్లాలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అథ్లెటిక్స్ స్టేడియం ఏర్పాటు కోసం వచ్చిన ప్రతిపాదన మేరకు రూ.4 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేయించామని, భవిష్యత్తులో అవసరమైన అదనపు సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండటంతో పాటు క్రీడలపై పూర్తి ఏకాగ్రతతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న క్రీడలో విజయం సాధించి ములుగు జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షిస్తూ మంత్రి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఈవో సిద్ధార్థ రెడ్డి, డి.ఎస్.పి రవీందర్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పగడాల వెంకటేశ్వర రెడ్డి, పీడీలు, పి ఈ టి లు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై

# విస్తృత ప్రచారం నిర్వహించాలి

- ప్రతి అర్హుడైన ఓటరుకు సమాచారం అందేలా అవగాహన కల్పించాలి
- గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా ఎన్నికల అధికారి & జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఐఏఎస్



**ములుగు, ఆయుధం:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2026 (ఎస్ఐఆర్) పై జిల్లాలో ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఐఏఎస్ సంబంధిత ఆదేశించారు. బుధవారం జిల్లా ఎన్నిక అధికారి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2026 పై విస్తృత అవగాహన కల్పించడం పై సంబంధిత జిల్లా ఎన్నికల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి అందిన ఆడియో, వీడియో ప్రచార సామగ్రిని అన్ని కమ్యూనికేషన్ మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ ప్రచారం ద్వారా ఓటరు జాబితా సవరణ షెడ్యూల్, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, అర్హత లేని పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల్లో ప్రతి అర్హుడైన ఓటరికి సమాచారం చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జీ, ఆర్డీఓ కృష్ణవేణి, తహసీల్దార్లు, ఎలక్షన్ సెల్ అధికారులు, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పోస్టాఫీసుల్లో ఇక డిజిటల్ వర్క్

**పేపర్ వర్క్ లేకుండా డిపాజిట్, విత్‌డ్రా**

**జాతీయం, ఆయుధం:** పోస్టాఫీసుల్లో నగదు డిపాజిట్, విత్‌డ్రా నిబంధనలను తపాలా శాఖ సులభతరం చేసింది. ఆధార్ ఇకేవైసీ ద్వారా ఇకపై చిన్నమొత్తాల్లో లావాదేవీలకు పేపర్ వర్క్‌ను తప్పించింది. ఆధార్ బయోమెట్రిక్ ద్వారానే లావాదేవీలు నిర్వహించుకునే సదుపాయాన్ని తీసుకొచ్చింది. రూ.50 వేల వరకు డిపాజిట్లు, రూ.20 వేల లోపు విత్‌డ్రాలకు ఈ నిబంధన వర్తిస్తుంది. జూన్ 22 నుంచే ఈ విధానం తీసుకొచ్చినట్లు తపాలా శాఖ వెల్లడించింది. ఈ సౌకర్యం కేవలం సింగిల్ ఖాతాలకు మాత్రమే వర్తిస్తుంది. మైనర్ లేదా జాయింట్ ఖాతాలకు వర్తించదు. పోస్టాఫీస్ బ్రాంచుల్లో సుకన్య సమృద్ధి యోజన, ఆర్డీ, సేవింగ్స్ ఖాతాదారులు ఇకపై ఆధార్ బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా ఎటువంటి పేఇన్ స్లిప్ లేకుండా రూ.50,000 వరకు డిపాజిట్ చేయవచ్చు. అలాగే, ఎటువంటి విత్‌డ్రాయల్ స్లిప్ లేకుండా బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా రూ.20,000 వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. అయితే, అంతకంటే ఎక్కువ లావాదేవీలు జరిపే కస్టమర్లు తప్పనిసరిగా పేపర్ ఆధారిత ప్రక్రియ పూర్తి చేయాల్సిందే. అలాగే, ఆధార్ అథెంటికేటెడ్ eKYC పూర్తి చేసుకున్న ఖాతాదారులు త్వరలో ఏ పోస్టాఫీసు బ్రాంచ్‌లోనైనా లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. ఆధార్ అనుసంధానం లేని ఖాతాల లావాదేవీలు కేవలం వారు ఖాతా తెరిచిన హోమ్ బ్రాంచ్‌లోనే సాగుతాయి. ఇకేవైసీ, బయోమెట్రిక్ ఆర్థిక లావాదేవీలకు మొబైల్ నంబర్ తప్పనిసరి. 2026 సెప్టెంబర్ 1 నుంచి DREAM యాప్ ద్వారా జరిగే లావాదేవీలకు మొబైల్ నంబర్ లింక్ ఉండాల్సిందే. మొబైల్ నంబర్ లింక్ చేయని ఖాతాలలో ఈ యాప్ ద్వారా ఎటువంటి లావాదేవీలను అనుమతించరు.

# నిరుపేదల ఇండ్ల కూల్చివేతను ఆపండి

- ఈనెల 27న ఏకశిలా పార్కు వద్ద నిరసన



**వరంగల్, ఆయుధం:** వరంగల్ నగరంలో పలు చోట్ల పేదల గుడిసెలను కూల్చాలనే ప్రయత్నాలు చేస్తున్నారని... తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని గుడిసెల కూల్చివేతను ఆపాలని వామపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ పార్టీ కార్యాలయం తమ్మేరభవన్ శివనగర్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి రంగయ్య, ఎం.సి.పి.ఐ.యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి గంగుల దయాకర్ లు మాట్లాడుతూ... గత పది రోజులుగా మహానగరంలో పేదలు వేసుకున్న గుడిసెలను గోపాలపురం చెరువు, గుండ్ల సింగారం లో కూల్చివేశారన్నారు. . మరికొన్ని పేదల గుడిసెలను కూల్చాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే గుడిసెల కూల్చివేతను ఆపాలని, పేద ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని మహానగరంలో అనేకమంది భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని వ్యాపారం చేస్తూ చలామనవుతున్న వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిలువ నీడలేని నిరుపేదలు కిరాయి కట్టలేక ప్రభుత్వ భూములు చెరువులలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తుంటే పేదల ఇండ్లను ఎలాంటి హెచ్చరిక లేకుండా కూల్చివేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని వారన్నారు. ఈ మధ్యకాలంలో గోపాలపురం చెరువు, గుండ్ల సింగారంలో పేదల ఇండ్లను కూల్చారు. అదే సర్వే నంబర్లలో అనేకమంది బిల్డింగ్ కట్టుకొని నివాసం ఉంటుంటే వారి జోలికి పోకుండా పేదల ఇండ్లనే కూల్చడం వల్ల పేదలు ఆర్థికంగా పెద్ద ఎత్తున నష్టపోవడమే కాకుండా వారి కుటుంబాలను రోడ్నపడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు ఇస్తామని చెప్తున్న ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పేదల ఇండ్లను కూల్చడం అనేది అత్యంత హేయమైన చర్య అని వారన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని పేదల ఇండ్ల కూల్చివేతను ఆపాలని పేదలు వేసుకున్న ఇళ్లకు ఇంటి పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని గతంలో జరిగిన విద్యుత్ ఉద్యమంలాగా భూ పోరాట ఉద్యమాన్ని నిర్వహించి రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు పంచుతామని వారు హెచ్చరించారు. అందులో భాగంగానే ఈనెల 27న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏకశిలా పార్కువద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం ఉంటుందని జూన్ 1న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముట్టడి ఉంటుందని అదేవిధంగా జూన్ 6న ఇందిరాపార్క్ వద్ద వేలాది పేద ప్రజలతో ధర్నా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, గన్నారపు రమేష్, సంగీ ఏలేందర్, సింగారపు బాబు, నర్ర ప్రతాప్, ముక్కెర రామస్వామి, ఓదెలు, రాచర్ల రాజేందర్ పాల్గొన్నారు.

# నేడు నీటి సరఫరా బంద్

**హనుమకొండ, ఆయుధం:** హన్మకొండ డబ్బాలు జంక్షన్ ప్రాంతంలో వాటర్ పైప్ లైన్ కు లీకేజీ మరమ్మతు పనులు కొనసాగుతున్నందున గురువారం నీటి సరఫరా ను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈఈ రవి కుమార్ నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా 5, 54 డివిజన్ ల పరిధిలోని పోచమ్మ కుంట, హనుమాన్ నగర్, అపూర్వ కాలనీ, శ్రీనగర్ కాలనీ, సుందరయ్య నగర్, రెడ్డి కాలనీ, దాసరి వాడ, వినాయక నగర్ లేన్ 1, 2, 3, 4 ప్రాంతాల్లో గురువారం నీటి సరఫరాను నిలిపి వేయడం జరుగుతుందని.. సంబంధిత కాలనీ వాసులు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695